
# దత్తపుత్రుడు • రేవతీరమణ



'ఏఁవండీ! గౌరీనాథశాస్త్రి ఉన్నాడా?' సరికి లక్ష్మి చేస్తున్న పనిని ఆపి ఎవరిదో అపరిచిత కంఠం వినిపించే బయటకు వచ్చి-

'ఎవరండీ? ఎవరు కావాలి?' అని ప్రశ్నించింది.

'గౌరీనాధశాస్త్రి....' పూర్తి అయే లోపునే

'ఆఁ....వాడా....వాడు మావాడేనండి- బయటకు వెళ్ళేడు కూర్చోండి" అని కుర్చీ చూపిస్తూ,

'క్షమించాలి మీ రెవరో నాకు తెలియదు' కాస్త చనువుగానే ప్రశ్నించింది లక్ష్మి.

'నా పేరు రంగనాధం - మీ శాస్త్రి గుంటూరులో మా బంధువుల ఇంట్లో అద్దెకుండేవాడు. ఒక రకంగా చెప్పాలంటే మేమిద్దరం స్నేహితులం' అని సంక్షిప్త వివరణ ఇచ్చాడు రంగనాధం.

'ఇప్పుడే వస్తాను, కూర్చోండి' అని లోనికి వెళ్ళింది లక్ష్మి.

ఇతను చూస్తే సుమారు నాలుగు పదులు దాటినవాడిలా ఉన్నాడు. మా వాడికా విండా పాతిక సంవత్సరాలు లేవు. వీళ్ళిద్దరికీ స్నేహితమా? కొంపతీసి... ఈయనకుగాని పెళ్ళీడుకొచ్చిన కూతుళ్ళు లేరు కదా' కాఫీ కలుపుతున్న లక్ష్మి మానసిక కదలిలో ఆలోచనా తరంగాలు ఆ విధంగా సాగుతున్నాయి.

'నమస్కారమండీ రంగనాధంగారూ! ఏఁవిటి ఇలా అకస్మాత్తుగా వచ్చేసారు' అని వస్తూనే ప్రశ్నించాడు శాస్త్రి. ఇంతలో లక్ష్మి కాఫీతో పునరాగమనం అవుతూ

'నువ్వెంత సేపయింది వచ్చి' అని కొడుకును ప్రశ్నిస్తూ రంగనాధంగారికి కాఫీ అందించింది.

'బాబూ! శాస్త్రీ - నీతో కొన్ని విషయాలు మాట్లాడాలి! అలా జగదాంబా దాకా వెళ్దామా?" అని సంకోచిస్తూనే అడిగారు, ఇప్పడే వచ్చాడుగదా తిరిగి రాదేమోనని.

'ఓ....అలాగే....అమ్మా .... మేము అలా బయటకు వెళ్ళివస్తాము, త్వరగా వంట చేసేయి' అని తల్లితో చెప్పి రంగనాధంతో కలిసి బయటకు వచ్చాడు శాస్త్రి.

* * *

'శాస్త్రీ! నా పరిస్థితికి నీ కంతా తెలుసు. ఇన్నాళ్ళు ఎంతో ఆశతో చూసేను- నా ఆశ అడియాస అయింది. లక్షలు ఆస్తి వున్నా - దాన్ని అనుభవించడానికి వారసులు లేరు. మీ బంధువులెవరికో నలుగురు కొడుకులున్నారు అన్నావు కదా! దయచేసి నా కో అబ్బాయిని దత్తత ఇప్పిస్తే నీ ఋణం ఈ జన్మంలో మరిచిపోనయ్యా. వాళ్ళకి ఎంత కావాలన్నా ఇస్తాను. ఈ సహాయం నీవల్లే జరగాలి' అని ప్రాధేయపడ్డాడు రంగనాధం.

ఆ మాటలకు శాస్త్రి చలింపలేదు. గతంలో ఈ విషయమై ఇద్దరూ చర్చించుకున్నారు. శాస్త్రికి ఈ దత్తతలు, వాటి పరిణామాలు - అన్నీ చూస్తుంటే

రంగనాధానికో సలహా ఇవ్వాలనిపించింది. కానీ....ఆయన ఏమనుకుంటాడో అన్న శంక కలిగింది. అయినా....

'నేనో చిన్న సలహా చెబుతాను - మీరు ఇంకో విధంగా అనుకోకుండా- దీర్ఘంగా ఆలోచించి ఒక నిర్ణయానికి రండి' అన్నాడు శాస్త్రి.

'ఏఁ వి ట య్యా అది - నేనేమీ అనుకోను-చెప్పు-ఫరవాలేదు' అని తన సమ్మతిని తెలియచేసాడు రంగనాధం.

'చూడండి రంగనాధంగారూ! మీరు మా బంధువులు అబ్బాయినో - ఇంకెవరి అ బ్బా యి నో ద త్తత తీసుకున్నా రనుకోండి- వాడికి యు క్తవయస్సు వచ్చిన తర్వాత వాడి కన్నత ల్లి దం్రడులు ఎవరో-ఏదో విధంగా తెలిసి పోతుంది. అ ర క్తస: బంధం మళ్ళీ వాడ్ని అక్కడికే చేరుస్తుంది. కన్న తల్లిదం్రడులు గురించి ఈ ఆ స్తిని ఖర్చు పెట్టవలసిన పరిస్థితులు ఏర్పడ వచ్చు. ఖర్మవశాత్తు వాడికి ఇంతకు ము ం దు న్న ఒకరో ఇద్దరో అన్నదమ్ములు చనిపోయారనుకోండి. ఇంక వాడు మనకు దక్కడు. మీరు వాడిమీద యెంతో మమకారం చూపించు తారు. ఆప్యాయత - అభిమానంతో అళను పెంచుకుంటారు. అప్పుడు మీరు మానసిక క్షోభకు గురి అవుతారు - ఇలాంటివి ఎన్నో జరిగాయి అంతదాకా ఎందుకు, మీ వీధిలో ఆ మేడింటాయన దత్తపుత్రుడు ఏంచేసాడు? చదువయిందాకా యిక్కడ వుండి-ఆ తర్వాత తన కన్నతల్లిదం్రడులు దగ్గరకు పోలేదూ? కొన్ని పరిస్థితులలో ఇటు పెంచినవాళ్ళ దగ్గర ఉండలేక అటు ర క్తం పంచి యిచ్చినవాళ్ళదగ్గరకు వెళ్ళలేక అత నెంతో సందిగ్ధావస్థలో పడి - మానసిక వ్యధకు గురి అవుతాడు' అన్నాడు శాస్త్రి.

'అవునయ్యా శాస్త్రి - నువ్వన్నవన్నీ నిజమేననుకో - ఏదో సలహా అన్నావు- ఏమిటది' అన్నాడు రంగనాధం. ఈ సోది ఎందుకు చెప్తున్నాడో ఆయనకు అర్థంకాలేదు.

'అదిగో అక్కడకే వస్తున్నానండి. అనాధ శరణాలయానికి వెళ్ళి మనకు కావలసిన అబ్బాయినే దత్తత చేసుకుంటే బాగుంటుంది. వాడికీ తల్లిదం్రడులు ఎవరో తెలియదు. వాడు పెద్దవాడైనా మారే ప్రశ్నేలేదు. మనమే కన్న - పెంచిన తల్లిదం్రడులము.

యువతీయువకులు - ప్రేమికులు - యవ్వనంలో చేసిన తొందరపాటుకు ప్రతిరూపాలే చాలామట్టుకు ఈ శరణాల యాలలో వు ం టా యి. ప్రేమించు కుంటారు. ఎలాగు పెళ్ళిచేసుకుంటాము కదా అని యవ్వనోద్రేకంలో నిగ్రహం కోల్పోయి క్రమశిక్షణ నుల్లగించి - ముందుచూపు లేక లైంగిక సంబంధం ఏర్పరచుకుంటారు. పెళ్ళికి కులమో,

మతమో అడ్డుగా నిలుస్తుంది. ఈ అవ రోధాన్ని అధిగమించే ధైర్యంలేక - ఒకవేళ అధిగమించినా బ్రతుకుబాటలో పయనించలేమన్న అవిశ్వాసముతో - నిస్పృహాయులై ఊరుకుంటారు. మన బాధ్యతలు-హక్కులు మనం మరిచిన - కాలం దానిపని అది చేస్తుంది. వర్ణాంతరం వల్ల మంచి జాతి కూడా ఉద్భవిస్తుంది. చూడండి-మామూలు వరికి హైబ్రిడ్ వరికి ఎంత తేడా వుందో - హైబ్రిడ్ వరికి అధిక దిగుబడినిస్తాయి. రోగ నిరోధక శక్తి వాటి కుంటుంది.

'తల్లిదండ్రులున్న పిల్లాడిని దత్తత చేసుకొని వాడికి తల్లిదండ్రులు అని పించుకొనే బదులు-తల్లిదండ్రులు లేని (తెలియని) ఒకడిని దత్తత చేసుకుంటే ఎంతో సంతృప్తి - సంతోషం కలుగు తుంది-ఇది నా సలహా — మీరు కొంత ఆలోచించండి' అని దీర్ఘోపన్యాసాన్ని ముగించాడు శాస్త్రి.

రంగనాథం విస్మయానందభరితు డయ్యాడు. శాస్త్రిలో ఇంత సంస్కారం విశాల హృదయం-శాస్త్రీయ దృక్పథం - సామాజిక అవగాహన ఉంది అని తను ఏనాడూ ఊహించలేదు. సుదూరంగా ఆలోచిస్తే శాస్త్రి సలహా ఆచరణ యోగ్యంగా అనిపించింది రంగనాథంకి.

'శాస్త్రీ, చిన్నవాడివైనా చాలా దూరం అతి నిశితంగా ఆలోచించావు- నీకు ఎంతో ఋణపడి వుంటానయ్యా.' అని తన కృతజ్ఞతలను తెలిపాడు. శాస్త్రి కనుకొనలనుండి జలజల పడుతున్న నీటిబొట్లను రంగనాథం గమనించలేదు.

'జీవితానుభవం రంగనాథంగారూ' రుద్ధకంఠంతో అన్నాడు శాస్త్రి.

'అంటే శాస్త్రీ.... నువ్వు....'

'అవును. నేను కూడా దత్తపుత్రుడ్నే'

రంగనాథానికి శాస్త్రి చెప్పిన విష యాలు చెవుల్లో మారుమ్రోగాయి.

'శాస్త్రీ, ఇన్నాళ్ళు నా కీ విషయం ఎందుకు చెప్పలేదు' బాధగా అన్నాడు రంగనాథం.

'చెప్పాల్సిన అవసరం రాలేదు-సరే లెండి — ఇప్పుడెందు కవన్నీ. పదండి భోజనానికి వెళ్దాము' అన్నాడు శాస్త్రి - జరిగినది మర్చిపోవడానికి ప్రయత్నిస్తూ.

'నేను వెళ్తానయ్యా శాస్త్రీ' అన్నాడు రంగనాథం.

'ఎక్కడికి.'

'అనాథశరణాలయానికి' అని చెప్పి అక్కడనుంచి నిష్క్రమించాడు రంగనాథం.



———